తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
7 ఆగస్టు 2025
పేజీలు : 08



## ఢిల్లీ కాంగ్రెస్ మహా ధర్నాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, ఆగస్టు 06 (జనంసాక్షి) :** ఢిల్లీ జంతర్ మంతర్‌లో బీసీలకు న్యాయమైన 42% రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాధర్నా నిర్వహించబడింది. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వాన మేరకు ఈ ధర్నా చేపట్టబడింది. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై నాయకత్వం వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, టీపీసీసీ ప్రముఖులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున మిగతా 6లో..

# తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6 (జనంసాక్షి) :** తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు-నిధులు-నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారని అన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి

- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, ఆగష్టు 06(జనంసాక్షి) :** బుధవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతి రోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను



ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్‌ను కలిసిన ఎంపీ కడియం కావ్య

- **చిల్పూర్ దేవస్థానం అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రికి వినతి**
- **ఆలయాల పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హామీ**
- **కృతజ్ఞతలు తెలిపిన చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనం సాక్షి) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను, కాకతీయ వారసత్వసంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్య నారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని పలుఆలయాల అభివృద్ధిపై కేంద్రమంత్రితో సుదీర్ఘం గా చర్చించారు. తెలంగాణరాష్ట్ర సంస్కృతి,ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవస రం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ కావ్య వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశా లు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయా లకు కేటాయించాల్సిన నిధులవివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్, శౌచాల యాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహామండపం పునర్నిర్మాణం,పర్యాటక సదుపాయాల మిగతా 11లో..

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, ఆగష్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ పురోగామి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్. పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా. రాజా రమేష్ మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించిన జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితం అంకితమిచ్చిన మహనీయుడు అని తెలిపారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి చేసి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌గా సేవలందించిన ఆయన విద్యార్థి దశ నుంచే తెలంగాణ కోసం పోరాటం చేశారని పేర్కొన్నారు. 1969 ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న జయశంకర్ సర్, మళ్ళీ తెలంగాణ ఉద్యమం పునరుద్ధరమైన తర్వాత సీఎం



కేసీఆర్‌కు సలహాదారుగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా అన్న ఆయన మాటలు ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోతాయని గుర్తు చేశారు. దేశంలోని అనేక వేదికలతో పాటు విదేశాల్లో కూడా తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని విపులంగా ప్రచారం చేసిన ఘనత ఆయనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నేతలు రామిడి కుమార్, పోగుల మల్లయ్య, జిలకర మహేష్, అర్నె సతీష్, యువ నాయకులు రాముడి లక్ష్మీకాంత్, గాజుల చంద్రకిరణ్, మహిళా నాయకురాలు పూరెల్లి రాజేశ్వరి పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి ఆగస్టు 06(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ నిర్మాత ఆచార్య జయశంకర్ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండలం తహశీల్దారు కార్యాలయంలో బుధవారం ఆధికారికంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి నాయబ్ తహశీల్దారు సూర్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆయన పాత్ర కీలకమన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఉద్యమాన్ని నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ బి.శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి,సీమన్ నాయక్, అనిల్,సతీష్,జోషన,పద్మ,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు



**ఏటూరునాగారం, ఆగష్టు 06(జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటునాగారంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదినం పురస్కరించుకొని ఆర్ట్స్ , సోషల్ సైన్సెస్ సైన్సెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించి, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ప్రాంత అస్తిత్వం కోసం చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితమంతా ఆజన్మ బ్రహ్మచారి గా ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని దార పోసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ప్రధాన పాత్ర వహించారని, నీళ్లు నిధులు నియామకాల కోసం వారు చేసిన కృషిని వివరించారు. తర్వాత తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ డి నవీన్, డాక్టర్ పి జ్యోతి( ఐక్యూఏసి కోఆర్డినేటర్), కనీస్ ఫాతిమా (ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్), కె సంపత్, పి జీవవేణి, కె రమేష్, జి రాజశేఖర్, టి భావన, పి భాస్కర్, ఎం శ్రీధర్, వి భారతి, వి శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి




**ఖానాపూర్ ఆగష్టు 06 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జయశంకర్ జయంతి పురస్కరించుకొని మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ఆవిర్భావానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగుంట ఘనంగా శ్రావణమాసం బోనాలు

- బోనాలు సమర్పించిన విశ్వబ్రాహ్మణ సంఘం



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్06(జనంసాక్షి):** విశ్వబ్రాహ్మణ సంఘం వారు పోచమ్మ తల్లికి శ్రావణమాసం శుభసందర్భంగా బోనాలు సమర్పించడం జరిగింది ముందుగా గ్రామ దేవతలైన బొడ్రాయి భూలక్ష్మి,మహాలక్ష్మి, పోచమ్మ తల్లులకు వస్త్రాలు సమర్పించి విశ్వబ్రాహ్మణులంతా ప్రతి ఇంటి నుండి వైభవంగా బోనాలు తీసుకువచ్చి సమర్పించడం జరిగింది.ముందు ఆనవైతి ప్రకారం విశ్వబ్రాహ్మణులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించినాక మిగతావారు గ్రామ ప్రజలు సమర్పించడం మనవైతే ఇది పూర్వం నుండి వస్తున్న ఆచారం ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సైకినపల్లి పెద్ద నరసయ్య ముందుగా వస్త్రాలు సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షుడు గుగ్గిల రమణయ్య,మాజీ ఎంపీటీసీ సకినపల్లి మురళి,రామగిరి శ్రీనివాస్, కడివండి విజయ్, సకినపల్లి హరినాథ్, శివకుమార్, నాగుల బ్రహ్మచారి, రామగిరి సురేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిని గ్రామ ప్రజల ంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ, టి.బి.జికె.ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ,పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడె ంట్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు అని అన్నారు తెలంగాణ స్ఫూర్తి ప్రదాత,తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా,ఉద్యమమే ఊపిరిగా జీవించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్‌కి అనునిత్యం అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు అని కొనియాడారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి, హైమద్ ,సీనియర్ నాయకులు మేడం తిరుపతి,ఆకునూరి సంపత్,కుర్మిళ్ల మోహన్, పి.జనార్దన్,బండారి తిరుపతి,అడ్లకొండ రవి గౌడ్ వీర్ల తిరుమల్ రావు,ఎంబడి సమ్మయ్య ,యూనియన్ నాయకులు ఎం.డి లాల,కుమారస్వామి,సాదుల భాస్కర్ ,పుప్పల సదానందం,జైపాల్ రెడ్డి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి



**నిర్మల్ రూరల్,ఆగష్టు6 (జనంసాక్షి):** ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి,ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ ఆదేశానుసారం సమగ్ర వ్యాధి నిర్ధారణలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన హెచ్ఐవి,ఎయిడ్స్ అవగాహన,నిర్ధారణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతి వ్యక్తి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.సాధారణ వ్యక్తులతో పాటు ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్ష తప్పనిసరి చేయించుకోవాలని ఒకవేళ తల్లికి హెచ్ఐవి పాజిటివ్ అని నిర్ధారణ అయితే నవజాత శిశువులకు హెచ్ఐవి వ్యాధి సోకకుండా నివారించవచ్చని తెలిపారు.హెచ్ఐవి ఎయిడ్స్ జిల్లా ప్రోగ్రాం నియంత్రణ క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మొదటి నెల నుండి తప్పనిసరిగా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలోనీ ఐసిటిసి కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేస్తారని తెలి పారు.ఈ కార్యక్రమంలో షూర్ ఎన్జీవో పీఎం మల్లికార్జున్,ఎంఎల్‌హెచ్ పి శిల్ప,ఐసిటసి కౌన్సుసుదర్శన్స్మన్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఆగష్టు 06, (జనంసాక్షి):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారు లకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. . నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల నీటిని రామప్ప ద్వారా గణప సముద్రానికి తరలించాలి

- ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురం,ఆగస్టు06(జనంసాక్షి ):** రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు నీటినితరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు




**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 6(జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రకటించారు.ఇప్పటివరకు వరంగల్ లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ చేస్తున్న ప్రయత్నాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు పోటీల్లో పాల్గొనే ఫోటో గ్రాఫర్లు ఫోటోలు పంపించాలని కోరారు. బెస్ట్ న్యూస్ పిక్చర్, ఫీచర్ , కల్చర్ విభాగాలలో 8/12 సైజులలో ఫోటోలను పోటీల కోసం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఒక్కొక్కరు 3 ఫోటోలను పంపించవచ్చని, ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి, ఉత్తమ ఫీచర్ ఫోటోకు ద్వితీయ బహుమతి, ఉత్తమ కల్చర్ ఫోటోకు తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి కి 10,000, ద్వితీయ బహుమతి 5,000, తృతీయ బహుమతి 3,000 లతో పాటు షీల్డ్, సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. దీంతోపాటు కన్సోలేషన్ బహుమతి కింద 1000 రూపాయల నగదు తో పాటు గా షీల్డ్ అందచేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనే ఫోటో జర్నలిస్టులకు ఫోటోలను నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవచ్చని అన్నారు. ఇతర వివరాలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం(9000283008), సంపేట సుధాకర్(9985410386),పెద్దపల్లి వరప్రసాద్(9912199869), వీరగోని హరీష్ (9985411670)లను సంప్రదించవచ్చని, పోస్టు ద్వారా పంపే వారు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, హౌజ్ నెంబర్ :7-1-99 ఫైర్ స్టేషన్ ఎదురుగా, బాలసముద్రం, హన్మకొండ,పిన్ కోడ్ :506001.అడ్రస్ కు పోస్ట్ చేయవచ్చిని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్యలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

- నిర్వహించిన జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్ట్ 6 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి భూపాల పట్టణంలో గల జయశంకర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు అదేవిధంగా జిఎం కార్యాలయం ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని అన్ని స్కూళ్లలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి ద్వితీయ బహుమతులను అన్ని స్కూలు పిల్లలకు జీఎం చేతుల మీదుగా అందజేశారు , జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారు. తెలంగాణలో భూపాలపల్లికి జయశంకర్ జిల్లాగా నామకరణం చేయడం మనకు చాలా గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమ ంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ఓటుజి ఎంటీ. పోషమల్లు, పర్సనల్ మేనేజర్ కావూరు మారుతి,ఏజీఎం ఐఈడి జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, డీజిఎ ం ఫైనాన్స్ రాజేశ్వర్, ఐఎన్టియుసి నాయకులు హుస్సేన్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిఎం ఆఫీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో ప్రతిరోజు ఉచిత భోజనం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపిఆర్ఓ శ్రీనివాస్



**భూపాలపల్లి, ఆగస్ట్ 6 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి భూపాలపల్లి ప్రభుత్వ 100 పడగల ఆసుపత్రిలో చైర్మన్ అయిలి మారుతి ప్రతిరోజు ఉచిత భోజనం అందజేస్తున్నారు అలాగే ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా భోజనాన్ని హాస్పటల్ కు వచ్చిన వారికి అన్నం వడ్డించారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు ఉచిత అన్నదానం చేయడం చాలా అభినంద నీయమని అలాగే ప్రతిరోజు ఇంతమందికి అన్నం పెట్టాలంటే చాలా ఇబ్బందుల తో కూడుకున్నది కాబట్టి జయశంకర్ ఫౌండేషన్ సంస్థకు దాతలు ముందుకు వచ్చి నిధులు అందజేయాలని నా వంతు కూడా సహాయక సహకారాలు అందజేస్తానని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి , జయశంకర్ ఫౌండేషన్ ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి సభ్యులతో సమీక్ష సమావేశం



**భూపాలపల్లి.ఆగస్ట్ 6 (జనంసాక్షి):** సింగరేణి సేవా సమితి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుత సేవా సమితి స్థితి గతుల పైన వివిధ కోర్సుల శిక్షణ గురించి, రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల చర్చించారు, సేవా సభ్యులు కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, అందరూ సమానం అనే భావంతో ముందుకు వెళ్లాలని మంచి కార్యక్రమాలు నిర్వహించి సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి ఏరియా ను సేవ సభ్యులు గుర్తింపు తీసుకురావాలని, సేవాఅధ్యక్షురాలు సూచించారు. మరియు సేవా సెక్రెటరీ ని త్వరలోనే నియమించుకుందామని సభ్యులకు సేవా అధ్యక్షురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావూరు మారుతి పర్సనల్ మేనేజర్ , సీనియర్ పిఓ శ్రవణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ మాదాసి. సతీష్, సేవా కోఆర్డినేటర్ సాయిలీలా మరియు సేవా సభ్యులు, రాజేశ్వరి, పుష్పలత, ఉమా, రుబీనా, అరుణ, తదితర సేవా సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్

# స్మానించిన విద్యార్థి సంగంనాయకులు

**నర్సంపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని డాక్టరేట్ అందుకున్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు ను మంగళవారం విద్యార్థి సంగం నాయకులు సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే పేద పిల్లల పైన ప్రేమ చూపుతూ పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దిన పేద పిల్లల కోసం ఇంకెన్నో సామాజిక సేవలు అందించాలని నిరంతరం ప్రజలపై ప్రేమ చూపుతూ కార్పొరేట్ స్థాయిలో పేద పిల్లలకు విద్యను అందిస్తూ తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నా రన్నారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల కు ఉచితం విద్య ను అందిస్తూ ఖానాపురం, నర్సంపేటలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు నే విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్నును అందచేశారు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దారావత్ సుభాష్ నాయక్, సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ కోసమై ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం



**జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(జనంసాక్షి):** ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలిగారి నాయకత్వంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు నియోజకవర్గ ముఖ్య నేతలు ఈరోజు జరిగిన 42% బీసీ రిజర్వేషన్ కోసమై ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ పలు సూచనలు చేస్తూ పార్టీ భవిష్యత్ గురించి మాట్లాడుతూ.. బీసీలకు 42% రిజర్వేషన్ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుంది మరియు బీసీ రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్,జిల్లా జనరల్ సెక్రటరీ అలేటి సిద్దిరాములు, నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నాయకులు తోట సత్యం,మంత్రి శ్రీశైలం, ఎదునూరి రవీందర్, జ్యోతి భాస్కర్,మాజీ సర్పంచ్ వేముల వెంకటేష్,తోట హేమలత, చిక్కుడు వెంకటేష్, తాటికొండ సదానందం, కరుణాకర్, నాని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు



**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి):** ప్రజాగాయకుడు యుద్ధనౌక వర్ధంతిని పురస్కరించుకుని బుదవారం జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ ద్వితీయ వర్ధంతినీ జిల్లా మాల సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ మాట్లాడుతూ గద్దర్ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన ఉద్యోగాన్ని వదులుకొని తన విప్లవ గేయాలతో ప్రజలందరిలో ఉద్యమ భావాలను నింపి ఉద్యమాలు చేసి ప్రజా గాయకుడిగా పేరు గాంచారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరుతో గద్దర్ అవార్డులను ప్రధానం చేస్తుంది ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పాశం రాఘవేంద్ర సంయుక్త కార్యదర్శి ముల్కల రాజేశ్వర్ సీనియర్ నాయకులు బేర దేవన్న మహేంద్ర స్వామి నరేందర్ సింగర్ అశోక్ పతిహార ప్రభాకర్ ఉడుగు సత్యనారాయణ అశోక్ ప్రశాంత్ సంటి రవి ఎలక రాజు, ముచ్చరఘు, మలపతి సుభాష్, అయిత పాచ్చన్న, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**పర్వతగిరి ఆగస్టు 06 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి సందర్బంగా బుధవారం రోజున పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం లో మాలోత్ శంకర్ నాయక్ పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో ఎంపీవో శేషు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితం అంకితం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సబ్బండ వర్గాల ను ఏకం చేసి పోరాడిన వ్యక్తి జయశంకర్ సర్ అని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి సందర్బంగా బుధవారం రోజున పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం లో మాలోత్ శంకర్ నాయక్ పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో ఎంపీవో శేషు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితం అంకితం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సబ్బండ వర్గాల ను ఏకం చేసి పోరాడిన వ్యక్తి జయశంకర్ సర్ అని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు

## మండలంలో బోనాల పండుగ సందర్భంగా పాల్గొన్న ఎంపీడీవో



**పర్వతగిరి ఆగస్టు 06 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా పోచమ్మ దేవాలయంలో గ్రామస్తులతో కలిసి పోచమ్మతల్లి చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా మన గ్రామ ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మొక్కులు సమర్పించిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఎంపీఓ శేషు, పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల ఆగస్టు 6 (జనంసాక్షి) :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమెన్ ఎస్సై హేమ,సైబర్ వారియర్ కానిస్టేబుల్ లాల్ సింగ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఒడితల గ్రామంలో గల శ్రీ వివేకానంద పాఠశాల లో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ఉమెన్ ఎస్సై హేమ, సైబర్ వారియర్ కానిస్టేబుల్ లాల్ సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పెట్టుకోవద్దని, సోషల్ మీడియాని ప్రైవసీ మూడ్ ఆన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకోరాదని ఎట్టి పరిస్థితుల్లో ఏపీకే ఫైల్స్ ను డౌన్లోడ్ చేయకూడదని అన్నారు. ఒక్కొక్క విద్యార్థి ఒక్కో సైబర్ వారియర్ లాగా పనిచేస్తూ సైబర్ నేరాలపై వారి వారి కుటుంబాలకి, గ్రామంలో ఉన్న అందరికీ తెలియపరచి చైతన్యవంతులను చేయాలి. పాస్వర్డ్ లు, క్రెడిట్ కార్డు నంబర్లు వంటి సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేసేలా బాధితులను మోసగించడానికి నకిలీ ఇమెయిల్ సందేశాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అలాగే బాధితుడి డేటాను గుప్తీకరించే హానికరమైన సాఫ్ట్వేర్ డిక్రిప్షన్ కు బదులుగా చెల్లింపును డిమాండ్ చేస్తుంది. బాధితుల వలె నటించి మోసం చేయడానికి పేర్లు, చిరునామాలు, సామాజిక భద్రతా నంబర్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించడం తరచుగా సోషల్ మీడియా మెసేజింగ్ ప్లాట్ఫారం ద్వారా ఇతరులను బెదిరించడం లేదా భయపెట్టడం. ఇంటర్నెట్ ని ఉపయోగించడం అనధికారిక కొనుగోళ్లు, లావాదేవీలు చేయడానికి దొంగలించబడిన క్రెడిట్ కార్డ్ సమాచారాన్ని ఉపయోగించడం. కంప్యూటర్ సిస్టంలో నెట్వర్క్లో డేటాకు అనధికారిక యాక్సిస్ తరచుగా సున్నితమైన సమాచారాన్ని దొంగలి ంచడం లేదా కార్యకలాపాలకు అంతరాయం కలి గించడం. ఆన్లైన్లో కాఫీ రైట్ చేయబడిన మెటీరి యల్ ట్రేడ్ మార్కులు వ్యాపార రహస్యాలను దొంగలించడం, దుర్వినియోగం చేయడం పలు రకమైన సైబర్



నేరాల గురించి తెలుసుకొని మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బలమైన పాస్ వార్డులను ఉపయోగించడం, సాఫ్ట్వేర్ను తాజాగా ఉంచడం. లింకులపై క్లిక్ చేసేటప్పుడు ఆన్లైన్లో వ్యక్తిగత సమాచారాన్ని అందించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం వంటి చర్యలు తీసుకోవడం చాలా అవసరమని, సైబర్ క్రైమ్ కి గురై డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 సైబర్ హెల్ప్ నంబర్కి కాల్ చేయాలని, పోగొట్టుకున్న ఒక గంటలోపే చేయడం డబ్బులు ఓ ల్డ్ చేయడానికి అవకాశం ఉంటుందని, దానిని గో ల్డెన్ హవర్ అంటారని విద్యార్థులకు పలు సల హాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఓనందప్రిన్సిపాల్ గోళ్ళ రంజిత్, పాల్గొన్నారు.

## ఐటీఐ/ఎటిసిలో వాక్-ఇన్ అడ్మిషన్ల కొరకు పిలుపు

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఐటీఐ/ఎటిసి శ్రీరాంపూర్లో ఆగస్టు 6 నుండి 28 వరకు వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహించబడుతున్నాయని ప్రభుత్వ ఐటీఐ -ఎటిసి శ్రీరాంపూర్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు 10వ తరగతి పాస్ అయి ఉండాలని,కనీస వయస్సు 14 సంవత్సరాలు (01-08-2025 నాటికి) ఉన్నవారు వాక్-ఇన్ ద్వారా ప్రవేశం పొందాలంటే ఆన్లైన్ దరఖాస్తు మొదటి,రెండవ దశలలో ఇప్పటికే దరఖాస్తు చేసినవారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదు నేరుగా వాక్-ఇన్ ద్వారా సీట్ల కోసం అర్హులే,కొత్త వారు మాత్రం ప్రతి రోజు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు అభ్యర్థులు ఐటీఐ/ఎటిసి, శ్రీరాంపూర్ నందు నేరుగా హాజరు అయ్యి సీటు పొందవచ్చునని,వేకెన్సీ వివరాలు ప్రతి ఉదయం వెబ్సైటులో అప్డేట్ అవుతాయని,ఒకసారి కోర్సు / ట్రేడ్లో ప్రవేశం పొందిన తరువాత మార్పు చేసే అవకాశం ఉండదు.సీట్ల కేటాయింపు కామన్ మెరిట్ ద్వారా,దరఖాస్తు సమయం ఆధారంగా ఉంటుందని,అన్ని ఒరిజినల్ ధృవపత్రాలను స్కాన్ చేసి పోర్టల్లో అప్లోడ్ చేయాలని(ఫ్రెష్ అభ్యర్థులకు),ఆన్లైన్ అప్లికేషన్ చివరి తేదీ 28-08-2025,01:00 పిఎం లోపు సమర్పించి శ్రీరాంపూర్ ప్రాంతీయ విద్యార్థులు,పరిసర ప్రాంత నిరుద్యోగ యువత ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని,మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ-ఎటిసి శ్రీరాంపూర్ ను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు


- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి):** జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన 2 రైస్మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నర్సింగా పూర్లోని శ్రీసాయి మణికంఠ ట్రేడర్స్ గత యాసంగి 2022-23, 2023-24కు సంబం ధించి 4 వేల 108 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమానులైన గంప శ్రావణ కుమార్, కేతిరెడ్డి అనిల్రెడ్డి లపై హాజీపూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 14 కోట్ల 86 లక్షల రూపాయలు ఉందని తెలిపారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వరి ట్రేడర్స్ 2022-23, 2023-24, వానాకాలం 2024-25కు సంబంధించి 8 వేల 578 మెట్రిక్ టన్నుల ప్రభుత్వం ధాన్యం లేకపోవడంతో మిల్లు యజమా నులైన గంప సంతోష్కుమార్, కేతిరెడ్డి మల్లారెడ్డి లపై హాజీపూర్ పోలీస్టేషన్లో వివిధ సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఇట్టి ధాన్యం విలువ జరిమానాతో కలిసి 30 కోట్ల 57 లక్షల రూపాయలు ఉందని తెలిపారు.

ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యంను పక్కదారి పట్టించిన 17 రైస్మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా అట్టి మిల్లుల నుండి ప్రభుత్వ బాకీని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 06,(జనంసాక్షి):** ఆచార్య జయశంకర్ ఆశయ సాధన కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, కాల్వ న్రసిన్హా స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ వన్నెపన్ని శివకుమార్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జయశంకర్ చౌరస్తాలో అయన విగ్రహానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆణిముత్యం ఆచార్య జయశంకర్ను తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. తెలంగాణ సాదనే ఊపిరిగా జీవించిన మహెూన్నత వ్యక్తి అని తొలిదశ ఉద్యమం, నుండి తెలంగాణ సాధించే వరకు తెలంగా ణకు జరుగుతున్న అన్యా యాన్ని ఎత్తి చూపుతూ ఉద్యమాన్ని సజీవంగా నిలిపిన మహనీ యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముప్పిడి పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**చిట్యాల ఆగస్టు 6 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు చిట్యాల మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. నవాబ్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్వో షేక్ ఇమామ్బాబా, విశ్వబ్రా హ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య నాయకులు నిర్వహించిన కార్యక్రమా ల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుచి సమాజాన్ని చైతన్య పరచారని తెలిపారు. సమాజంలో నేటి యువత వారి ఆశయాలను కొనసాగించుటకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో శృంగారపు రంగాచారి, చిలువుల రాజమౌళి, కల ఏవైఎస్ మండలఅధ్యక్షుడు జన్నె యుగేందర్, పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు



**ఖానాపూర్ ఆగస్టు 06 (జనంసాక్షి):** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా నియోజక వర్గ కేంద్రంలోని విద్యానగర్-, సాయి నగర్ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన కార్యక్ర మాలలో వైద్యశాఖ సిబ్బంది పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన అంశాలపై ంగా వివరి ంచారు. శిశువు జన్మించిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి చేకూరుతుందని వివరించారు. అలాగే ఆరు మాసాల చిన్నా రులకు అన్న ప్రసన్న నిర్వహించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో అంగన్వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది పార్వతి, పాల్గొన్నారు.

# 71 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**నర్సంపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లోని "శాంతి వనం" లో పట్టణానికి చెందిన పర్యావరణ వేత్త, వన ప్రేమి అవార్డు గ్రహీత "గోకా రామస్వామి" 71వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న "తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి.పి.సి.సి.) సభ్యులు పెండెం రామానంద్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్బంగా టి.పి.సి.సి. సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మొక్కలే ప్రాణం గా తన పుట్టినరోజు సందర్బంగా ప్రతీ సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. సమాజం లోని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమం గా చేపట్టి అడవుల శాతాన్ని పెంచడానికి సామాజిక బాధ్యత గా గుర్తించి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్బంగా వన ప్రేమి "గోకా రామస్వామి" మాట్లాడుచు తన 71 వ పుట్టినరోజు సందర్బంగా ఆత్మీయులు, మిత్రుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ పుట్టినరోజు సందర్బంగా కనీసం ఒక మొక్క అయినా నాటి సంరక్షించాలని తెలిపారు. తను 71 సంవత్సరాలు పూర్తి చేసుకొని 72 సంవత్సరంలో అడిగిడే సందర్బంగా ఈ సంవత్సరం కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం తన పుట్టినరోజు సందర్బంగా ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అతిథులు చేతుల మీదుగా మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు. వచ్చిన అతిథులు, ఆత్మీయులు గోకా రామస్వామిని శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమం లో గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గోకా వినోద్ దంపతులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్చంధ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, సామాజిక కార్యకర్త మొగిలి చర్ల రాము, కాంగ్రెస్ నాయకులు బీరం భరత్ రెడ్డి, దూదిమెట్ల కుమార్, మదాసి రవి ఆర్టిస్ట్ రాజు, గుగులోతు బాలు పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాంను ఖాళీ చేసే ప్రసక్తే లేదు : బిల్ట్ కార్మికులు

- **వేతనాలు చెల్లించకుంటే రిలే నిరాహార దీక్షలు చేస్తాం**
- **కార్మికుల వేతనాలు చెల్లించే వరకు గ్యాస్ గోదాం, బిల్ట్ కర్మాగారాన్ని కొనుగోలు చేయనియ్యం**




**మంగపేట ఆగస్ట్ 06(జనంసాక్షి):** బిల్ట్ కార్మికుల కష్టార్జితంతో కాలనీలో నిర్మించిన హెచ్పి గ్యాస్ గోదాంను ఎట్టి పరిస్థితిలో కాలిచేసే ప్రసక్తే లేదని బిల్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం కమలాపురం అంబేద్కర్ సెంటర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి బిల్ట్ యాజమాన్యం కార్మికుల సొమ్ముతోనే గ్యాస్ గోదాంను నిర్మించి ఇప్పుడు తిరిగి కార్మికులపై వత్తిడి పెంచుతూ ఖాళీ చేయాలని యాజమాన్యం చేయడం సమంజసంకాదు అని వారు ఆగ్రహం వ్యక్తపరిచారు. బిల్ట్ యాజమాన్యం కార్మికుల కష్టాన్ని దోచుకునీ మాకు రావాల్సిన వేతనాలు, గ్రాడ్యువీటీ ని చెల్లించకుండా కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసి కనీసం తినటానికి కూడా తిండి లేకుండా చేసి వాళ్ళు మాత్రం కోట్లకు కోట్లు సంపాదించుకుని విలాసంగా జీవితాలలో గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇది ఎంత వరకు సమంజసమని నాయకులు, ప్రజలు అందరు ఒక్కసారి ఆలోచన చేయాలి బిల్ట్ కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కూడా గ్యాప్ గోదాంను ఖాళీ చేయాలని కార్మికులను ఒత్తిడి చేస్తున్నారు. మాకు రావాల్సిన వేతనాలు డబ్బులను ఇప్పించాలని అడిగితే వాకు సంబందంలేదని అనడం బాధాకరం. ప్రజల కష్టాలను పట్టించుకోవాల్సిన అధికారులు సైతం పెద్ద పెద్ద వ్యాపారస్తులకు కొమ్ము కాసి సామాన్య కార్మికులను విస్మరిస్తూ మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఈ విషయం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి బిల్ట్ యాజమాన్యం నుంచి రావాల్సిన వేతనాలను గ్రాడ్యువిటీ ఇప్పించాలి అని డిమాండ్ చేశారు. అలాకాకుండా బలవంతంగా ఖాళీ చేయాలని ప్రయత్నిస్తే ఫ్యాక్టరీ గేటు ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తూ ప్రాణాలైన పోగొట్టుకోవడానికి సిద్ధంగా ఉంటాం అని హెచ్చరించారు. గ్యాస్ సొసైటీలో మాకు రావాల్సిన రెండు కోట్లను ఇప్పిస్తే వాటితో గ్రామంలో గోదాం నిర్మించుకొని గ్యాస్ సప్లయి చేసుకుంటాం అనిఈ విషయంపై జిల్లా కలెక్టర్ పునరాలోచన చేయాలి లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేస్తాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో బత్తుల వెంకటనారాయణ, గూడ యాదగిరి, గుల్లగట్టు విజయరావు, టీవీ చౌదరి, హన్మంతరావు, వీరారెడ్డి, రాంబాబు, బుచ్చయ్య, కోమరయ్య, చంద్రమౌలి, రామారావు, మండల రవిందర్ పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నెవెంకన్న**



**చెన్నారావుపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్లు కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు మహ్మద్ రఫి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫ్ఫార్, గొడిశాల సురేందర్, ఎడ్ల మల్లయ్య, బోడ మురళి నాయక్, కదారి సాయిలు, ఊడుగుల సాంబయ్య, మంతుర్తి అన్వేష్, బండి ఉపేందర్, పాల్గొన్నారు.

# ములుకనూరు ప్రజా గ్రంథాలయం వద్ద జయశంకర్ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి:ఆగస్టు06(జనంసాక్షి):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రజా గ్రంథాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో బుధవారంజయశంకర్ జయంతి వేడుక లును ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మండల జేఏసీ చైర్మన్ ద్యగల సారయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ ,హుస్నాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ లు పోగుల శ్రీకాంత్, గజ్జల సురేష్,ఎల్తూరి ప్రభాకర్,మాడుగుల అశోక్,సగంటి వెంకటేశ్వర్లు, మొగిలి, పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

- **అంగన్వాడి సెంటర్లలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి):** పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని గ్రామపంచాయతీ కారోబార్ గుగులోతు రతన్ సింగ్, మాజీ సర్పంచ్ బానోతు రూప్లా నాయక్, అన్నారు. చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో రెండవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుకు అవసరమైన పోషకాలు తల్లిపాలలోనే ఉంటాయని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వలన ఆ బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగు తుందని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టిం చాలని ఇతర ద్రవ పదార్థాలు పట్టించకూడదని అన్నా రు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రూప్లా నాయక్, కారోబార్ రతన్ సింగ్, ఫతేపూర్ అంగన్వాడి టీచర్లు ఎం ఎలీషా, బానోత్ కమల ,గార్లగడ్డ తండ అంగన్వాడి టీచర్ గుగులోతు కమల,లునావత్ తండా అంగ న్వాడి టీచర్ బి భారతి, బోడ బండ తండా అంగన్వాడి టీచర్ బిసాలి, ఆశా కార్యకర్త జి రమాదేవి, అంగన్వాడి ఆయాలు విక్టోరియా, సత్తమ్మ, కవిత, సరోజ, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్**



**కాటారం ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ పేర్కొన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మహాదేవపూర్ వ్యవసాయ శాఖసబ్ డివిజన్ పరిధిలో 63 లక్షలతో వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా సబ్సిడీ పై 722 వ్యవసాయ పనిముట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాలలో రైతులకు సబ్సిడీపై ఎటువంటి పనిముట్లు అందించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు శుభవార్త తెలుపుతూ ,ఇందులో 484 స్ప్రేయర్లు,136 తైవాన్ స్ప్రేయర్లు 36, కల్టివేటర్లు 28 రోటవేటర్లు,6సీడ్ కామ్ ఫెర్టిలైజర్ డ్రిల్స్, 8 బ్రెష్ కట్టర్లు,8 పవర్ టిల్లర్లు,4 పవర్ విడర్లు,9వారి గడ్డి కట్టే మిషన్లు, సబ్సిడీపై పనిముట్లను అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైతు సోదరులు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆయా క్లస్టర్ ఏఈఓ లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి కిరణ్ బానోతు రాజు నాయక్ సంపత్ రెడ్డి మారగొని శ్రావణ్ ఎండి బషీర్ పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి



**మల్హర్, ఆగష్టు 06(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల పరదిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో, అన్ని గ్రామాలలో ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. అరవై ఏళ్ల తెలంగాణ పోరాటంలో అలుపెరగని పోరాటం చేస్తూ తెలంగాణ సాకారం కోసం జీవితాంతం పోరాడిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పెద్దతుండ్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి సారథ్యంలో ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు జయశంకర్ సార్ ను స్ఫూర్తిగా తీసుకొని బాగా చదవాలని ప్రధానోపాధ్యాయులు తిరుపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పానుగంటి మానస,సిహెచ్ శర్మ,ఐత మహేందర్,మందల సుజాత, మాచపాక శ్రీనివాస్,మిట్ట రమేష్, ఓఎస్ సందీప్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్**

**మహబూబాబాద్ ప్రతినిధి, 06 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకను బుధవారం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం డిసిఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ కిరణ్ డీవిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్ డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్ డీహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్య శాఖ అధికారి వీరన్న మైనింగ్ అధికారి వెంకట రమణ యూత్ వెల్ఫేర్ అధికారిని జ్యోతి సూపర్డెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన

**చెన్నూర్, ఆగస్టు,6 జనం సాక్షి ):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కి ఆమోదం తెలపాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నూరు యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ పలువురు కాంగ్రెస్ నేతలతో పాల్గొని ప్రధాని మోడీ 42 శాతం రిజర్వేషన్ల కు వెంటనే ఆమోదం తెలపాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జామ్ కేజీబీవీ పాఠశాలలో వంట చేయుటకు దరఖాస్తుకి ఆహ్వానం

**సారంగాపూర్,ఆగస్టు6(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ కేజీబీవీ పాఠశాలలో 500 మంది పిల్లలకి వంట చేయు అనుభవం కలవారు పదవ తరగతి విద్యా అర్హతతో స్త్రీలకి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు సారంగాపూర్ మండల విద్యాధికారి బైరి మహేందర్ తెలిపారు. సంబంధిత విద్యా అర్హతతో పాటు జిరాక్స్ కాపీలు నివాస ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు జత చేసి విద్యావనరుల కేంద్రంలో (ఎం ఆర్ సి) 15-08-2025 లోపు సమర్పించాలని తెలిపారు.

## తల్లిపాలతో శిశువుకు రోగనిరోధక శక్తి

**నెరడిగొండ ఆగస్టు6(జనంసాక్షి):** శిశు ఆరోగ్యానికి బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలను అందించడం ద్వారా ఆరోగ్యం సాధ్యమవుతుందని వైద్య సిబ్బంది ఏఎన్ఎం గంగామణి,శ్యామల తెలిపారు.బుధవారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో తల్లి పాల వారోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి పాలు పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని,అది శిశువుకు తొలి టీకా లాంటిదని అన్నారు. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలే ఇవ్వాలన్నారు.అంగన్‌వాడి కార్యకర్తలు తల్లి పాలు విషయంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే బాలింతలు తగిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

## క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్

**ఖానాపూర్ ఆగస్టు 06 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ కు రాఖీలు కట్టి మహిళలు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ప్రత్యేకంగా ముందస్తు రక్షాబంధన్ నిర్వహించిన సందర్భంగా మహిళలు జాన్సన్ నాయక్ కు ఆశీర్వచనాలు చేశారు. రక్షాబంధన్ అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఇలాంటి ఆధార అభిమానాలు ఇలాగే అనునిత్యం కొనసాగాలని జాన్సన్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంజారా మహిళలతోపాటు



పలువురు బాధిత కుటుంబాల మహిళలు, మాజీ ప్రజా పతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ రూరల్, ఆగస్టు 6 (జనం సాక్షి) :** నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా



లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ,ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు.ఇంటి నిర్మాణాన్ని వేగంగా,నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు.ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్ ఎంపీడీవో గజానన్, ఎంపీఓ కే.శ్రీనివాస్ గౌడ్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

## పరిస్థితి విషమించి బాలింత మృతి

**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే నా భార్య చనిపోయిందని మృతురాలి భర్త దూలం వెంకటేష్ ఆరోపించారు.తన భార్య సోని పురిటినొప్పులతో నస్పూర్ పీహెచ్ సి లో తేది 04.08.2025 రోజున అడ్మిట్ అవ్వగా అక్కడి డాక్టర్ డెలివరీ చెయ్యగా వారికీ బాబు జన్మించ్చాడని.నార్మల్ డెలివరీ అయిందని తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారని.బాబును ఆరోగ్యపరీక్ష నిమిత్తం వారు మాతా శిశు మంచిర్యాల ఆసుపత్రి తీసుకొని వెళ్ళగా.కొద్దిసేపటికి అనగా తేదీ 5.8.2025 సమయం ఉదయం 11.00 గంటలకు తన భార్యను అంబులెన్స్ లో మాత శిశుగా ఆసుపత్రి తీసుకొని వచ్చినారు.తన భార్యను ఇక్కడికి ఎందుకు పంపినారు అని దూలం వెంకటేష్ అడగగా వారు తనతో బిపి ఎక్కువ ఉంది అని, బ్లీడింగ్ ఎక్కువ అవుతుందని చికిత్స కొరకు తీసుకొచ్చామని వెంటిలేటర్ పై ఉంచినమని తెలిపినారని, బుధవారం మధ్యాహ్నం 12.గంటల ఐదు నిమిషాలకు తన భార్య చనిపోయిందని డ్యూటీ డాక్టర్ చెప్పినారని తన భార్య డెలివరీ చేసిన పి హెచ్ సి,నస్పూర్ డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే నా భార్య చనిపోయిందని వారిపైన చర్య తీసుకోగలరు అని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,ఉపేందర్ రావు ఎస్సై అఫ్ పోలీస్ సిసిసి నస్పూర్ కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## వృద్ధాశ్రమంలో సేవ చేసిన క్షురకులు



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ప్రాంతంలోని సాయి దృష్టి అంధుల పాఠశాల, వృద్ధాశ్రమంలోని 9 మంది వృద్ధులకు సేవ స్ఫూర్తితో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య,మండల నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కళ్యాణం లక్ష్మణ్ కటింగ్,గడ్డం చేసి వారికి పండ్లను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వృత్తిరీత్యా అనేక మందికి క్షవరాలు చేస్తామని,ఆశ్రమంలో వృద్ధులకు మేము చేసిన ఈ సేవ ఎంతో తృప్తినిచ్చిందని అన్నారు. బిజీ జీవితాలలో ఇతరులు కూడా వారికి తోచిన సహాయ, సహకారాలను సేవ దృక్పథం తో మనకంటే తక్కువ ఉన్న వారికి అందించాలని కోరారు.

## ఢిల్లీ కాంగ్రెస్ మహా ధర్నాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కూడా పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ బీసీలకు న్యాయమైన 42% కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడమే కాకుండా, దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు, ధర్నాలో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని "బీసీలకు 42% కోటా మా హక్కు", "బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కావాలి" వంటి నినాదాలతో జంతర్ మంతర్ ప్రాంగణాన్ని మార్మోగించారు.

## మృతదేహానికి ఘన నివాళులు

**టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**



**గూడూరు, ఆగస్టు06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీనియర్ జర్నలిస్ట్, టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా ఉపాధ్యక్షుడు కోరె పాపయ్య తల్లి మల్లమ్మ బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, మనోధైర్యాన్ని కల్పించారు. మల్లమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన వారిలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు,సత్యనారాయణ, శ్రీనివాస్, టియుడబ్ల్యూజే (ఐజేయు)గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, మండల బాద్యులు కుందూరు కరుణాకర్ రెడ్డి,సదువాల వీరస్వామి, యాదగిరి, వెంకటేష్,యాకూబ్ అలీ, సురేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవంలో భాగంగా అవగాహన సదస్సు

**30 మంది గర్భిణీ మహిళలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**



**రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** స్థానిక బీ జోన్ సెంటర్‌లోని వర్తక సంఘం గణేష్ మండపం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణాపూర్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు ఆడెపు తిరుపతి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మందమర్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాధాన్యతపై డా.మానస వివరంగా మాట్లాడారు. అనంతరం 30 మంది గర్భిణీ మహిళలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు బత్తుల శ్రీనివాస్, పిల్లి సతీష్, మంద వేణుగోపాల్, ఎముల దేవేందర్ రెడ్డి, గాజుల రాజేష్ ఖన్నా, వేముల వెంకటేశం, వనం సత్యం, బింగి గణపతి, గోక శ్రీనివాస్, కొండ కుమార్ పాల్గొన్నారు.

# ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి పోరాట దినంను జయప్రదం చేయండి

- ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై జరుగుతున్న దాడులను ఆపాలి



**గంగారం ఆగస్టు 6 (జనంసాక్షి):** గంగారం మండలం మర్రిగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ సువర్ణపాక పుల్లక్క, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు మాజీ జడ్పిటిసి పాల్గొని మాట్లాడుతూ... ప్రపంచ ఆదివాసుల రక్షణ కోసం మొట్టమొదటిసారిగా జెనీవాలో 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని 70 దేశాల ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి నిర్వహించింది ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులపై సమగ్ర అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి ఆదివాసీల సమస్యలు అన్ని దేశాలలో ఒకే విధంగా ఉన్నాయని గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినం జరపాలని తీర్మానించిందనీ అన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యం వల్ల విధానంపై విల్లు ఎక్కుపెట్టిన బీర్సాముండా, కొమరం భీమ్, రాంజీ గొండు, అనేక విప్లవ పోరాటాల ఫలితంగా నాడు రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ ఏర్పాటు అయితే నేడు ఈ చట్టాల ఊసే లేకుండా వీటిని నిర్వీర్యం చేయడానికి పాలకులు కొత్త చట్టాలను తీసుకువచ్చారని అందులో భాగంగానే ఆదివాసీల జీవితాలతో చలగాటమాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం మణిపూర్ లో గిరిజన తెగల మధ్య విద్వేషాన్ని రాజేసి అంతులేని అరాచకాలను కొనసాగిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు .అంతే కాకుండా చత్తీస్గడ్ మధ్య భారతంలో అమాయక ఆదివాసుల భూము లను కొల్లగొట్టడం కోసం అక్కడ మల్టీనేషన్ కంపెనీలను స్థాపించడానికి సామ్రాజ్య వాద మల్టీనేషన్ కంపెనీలతో చేయగలిపిన బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ పేరుతో అక్కడి ప్రజలను వారి హక్కులను రక్షించడానికి ప్రశ్నించే గొంతు గా నిలబడ్డ మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేయడం ఆదివా సి ప్రజల హననాన్ని వెంటనే ఆపాలని విప్లవోద్యమ పోరాటాల ద్వారా సాధించు కున్న ఆదివాసి హక్కులను అమలు చేయుటకై ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాబి, మేడ ఎల్లయ్య, సువర్ణపాక శ్రీను, వెంకన్న, వినేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలిసారి...అటవీశాఖ తొలి ఫాస్టాగ్ చెక్ పోస్ట్‌లు

- ఆటవీశాఖ రెంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్
- గోవిందరావుపేట, తాడ్వాయి వ్యవసాయ ఉత్పత్తులు, నాలుగు చక్రాల వాహనలకు మినహాయింపు



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 06(జనంసాక్షి):** ఏటూరునాగారం అటవీశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చెక్‌పోస్ట్ వద్ద ఫాస్టాగ్‌ను తొలిసారిగా ఏటూరునాగారం లో ప్రారంభించారని, తదనంతరం పస్రా వైల్డ్ లఫ్ అభయారణ్యంలో నిర్మించారని అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా రెంజ్ అధికారి మాట్లాడుతూ, టెక్నాలజీ పెరగడంతో అటవీ శాఖ అధికారులు మాన్యువల్ వసూళ్లను నిలిపేసి, ఏకంగా ఫాస్టాగ్ ప్రారంభించారని, టోల్‌గేట్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్‌ను అటవీ శాఖ అధికారులు వినియోగం లోకి తీసుకువచ్చారు. ఇక్కడ గతంలోనే ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఇసుక లారీలు, ఇతర భారీ వాహనాల నుంచి రుసుము వసూలు చేశారు.తాజా చెక్‌పోస్ట్ ఏర్పాటు నేపథ్యంలో వాహనాలు ఫాస్టాగ్ వద్దకు వెళ్లగానే స్కాన్ చేసి పంపించడం విశేషం. అంబులెన్సులు, ద్విచక్ర, ఆటోలు వెళ్లడానికి మరో మార్గంలో కూడా అధికారులు ఏర్పాటు చేశారు.వాహన పత్రాలు సమర్పించిన వారికి ఫాస్టాగ్ మినహాయింపు. గోవిందరావుపేట మండలం పస్రా ఫారెస్ట్ ఏరియాలో ఏర్పాటు చేసిన ఫాస్టాగ్ చెక్ పోస్ట్ నుండి గోవిందరావుపేట, తాడ్వాయి మండలాలకు చెందిన వాహనదారులకు మినహాయింపును ఇవ్వనున్నట్లు ఫారెస్ట్ రేంజర్ అధికారి రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను ఈ రెండు మండలాలకు చెందిన వాహనదారులు వారి యొక్క ఫోర్ వీల్ (నాలుగు చక్రాల) వాహనాల యొక్క పత్రాలను అటవీశాఖ కార్యాలయంలో సమర్పించాలని వారు సూచించారు. పత్రాలు సమర్పించిన వారి వాహనాలకు ఫాస్టాగ్ నుంచి మినహాయింపు పొందవచ్చని వారు తెలిపారు.

## యూరియా అడిగినందుకు రైతును కొట్టిన గ్రోమోర్ నిర్వాహకులు



**పెద్దవంగర ఆగష్టు 06(జనంసాక్షి):** యూరియా అడిగినందుకు రైతును కొట్టిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మోత్య తండాకు చెందిన భానోత్ శ్రీను తన వ్యవసాయ పనుల నిమిత్తం అవసరమైన అన్ని రకాల మందులు రెగ్యులర్ గా పెద్ద వంగరలోని మన గ్రోమోర్ లో తీసుకుంటాడు. ఈరోజు వివిధ రకాల మందులు పిచికారి చేయడానికి రూపాయలు 30,000 వేలు విలువ చేసే మందులు తీసుకున్నాను. యూరియా అడిగితే స్టాకు ఉన్న లేదని నిర్వాహకులు చెబుతున్నారని బాధితుడు వాపోయాడు. యూరియా ఉన్నంక ఎందుకు ఇవ్వడం లేదని రైతు ప్రశ్నించగా బానోతు శ్రీనును గ్రోమోర్ నిర్వాహకులు చితక్కొట్టారు. యూరియాను నిల్వ ఉంచుకొని అధిక రేట్లకు బయటకి విక్రయిస్తున్నారు అని రైతులు ఆరోపిస్తు గ్రోమోర్ ముందు కొద్దిసేపు ఆందోళన చేశారు. యూరియా నిల్వచేసి రైతులకు ఇవ్వకుండా అధిక రేట్లకు బయట విక్రయించుకుంటున్నారని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో యూరియా కోసం పెద్దవం గర మండలంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో రేండ్ల రాజు ఇటీవల మృతి చెందడం జరిగిం ది. విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా బుధవారం మృతుడి కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని కార్యకర్తలతో అందజేశారు. ఈ సందర్భంగా సింగపురం ఇందిరా మాట్లాడుతూ నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

**ఖానాపూర్ ఆగస్టు 06 (జనంసాక్షి):** మునిసిపల్ కార్యాలయంలో ఎన్ ఎం ఆర్ పద్ధతిలో విధులు నిర్వహించిన కామోజీ నరసయ్య బుధవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఆయన కార్యాలయంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుందర్ సింగ్ తో పాటు కార్యాలయ సిబ్బంది, నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలకు అడ్డాగా కాళేశ్వరం దేవాలయం



**కాళేశ్వరం,ఆగష్టు 07 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం దేవస్థానం అవినీతిపరులకు అడ్డాగా మారిందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.గత 30 ఏళ్లుగా ఆలయంలో తిష్ట వేసిన ఓ ఉన్నత ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో చేతివాటం ప్రదర్శిస్తూ ఆలయ సొమ్ము స్వాహా చేస్తున్నాడని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన సరస్వతి పుష్కరాలకు ప్రభుత్వం 35 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయగా వాటికి సంబంధించిన పనులలో భారీగా సొమ్ములు పర్సంటేజ్ రూపంలో తీసుకొని ఆలయ అధికారితో పంచుకున్నట్లు ఆరోపణ లు వస్తున్నాయని తెలిపారు. అలాగే ఆలయంలో ఈమధ్య జరిగిన అర్చక నియామకాల్లో సంబంధిత ఔత్సాహికుల నుండి ఉద్యోగాల పేరిట భారీగా డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించిన టెండర్లలో కూడా భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. టెండర్లలో అన్ని దుకాణాలు బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఆలయ ప్రాంగణంలో ఉన్న హొటల్‌ల నిర్వహణకు టెండర్లు నిర్వహించ కపోవడం ఏంటని ప్రశ్నించారు. టెండర్లు నిర్వహించకుండానే అక్రమ మార్గంలో ఆలయ అధికారులు రెన్యువల్ చేస్తున్నారన్నారు.ఆలయంలో పనిచే స్తున్న ఉద్యోగులలో సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఇవ్వడం ఏ విధంగా సాధ్యమవుతుందని పత్రికా ముఖంగా ప్రశ్నించారు. ఆలయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న సదరు ఉద్యోగి పై దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆలయం ముందు మహాధర్నా చేపడుతామని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో రెండ్ల రాజు (హెడేన్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లం దుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బుధవారం రెండ్ల రాజు (హెడేన్ ) కుటుంబాన్ని పరామర్శించి, మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సింగపురం రమేష్ కుమార్,గట్టు చిరంజీవి, గట్టు వినయ్, మారేడుపాక మోహన్, సింగపురం రాజు, గన్ను సురేష్, రాజి రెడ్డి, రెండ్ల యాదగిరి, బొల్లు నరసింహ , బొల్లు వాసు, పొన్న రమేష్, రెండ్ల సాయిలు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన సొసైటీ చైర్మన్ మురహరి



**చెన్నారావుపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి సొసైటీ ఆవరణలో బుధవారం మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, డైరెక్టర్లు ముసుకు ఐలయ్య, మల్లాడి వీరారెడ్డి, అనుముల రవి, మాదారపు నరసయ్య, అనుము ల యకాంతం, సంఘ సిబ్బంది పులి రమేష్, నార్లాపురం ఎల్లయ్య, పరికి అశోక్, కుల్ల ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

- అడిషనల్ డిఆర్‌డిఓ చంద్రశేఖర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి):** ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని ప్రొసీడింగ్ అధికారి,అడిషనల్ డిఆర్ డిఓ చంద్రశేఖ ర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా బుధవారం 17 వ విడత సామాజిక కి నిర్వహించారు.ఈసందర్భంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై ప్రజావేదిక ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల వారిగా సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సరిపడ పనులు కల్పించాలనిఅన్నారు.ఉపాధిహామీ పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. ఈ ప్రజా వేదికలో ప్రొసీడింగ్ అధికారి, అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్,ఎంపీడీవో విజయశ్రీ, పిఆర్ ఏఈ రామకృష్ణారావు, డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి,ఎంపీఓ నరసింగరావు,అదన పు క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రాజ వర్ధన్ రెడ్డి, ఏపీవో ప్రేమయ్య, ఈసీ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు జాంబ, సునీత ,కరుణాకర్, కంప్యూటర్ ఆపరేటర్లు, మీనాక్షి రవి,పంచాయతీ కార్యదర్శులు సామాజిక తనిఖీ బృం దం స్టేట్ టీం మేనేజర్ అంజగౌడ్, ఎస్ఆర్పి నర్సయ్య, డిఆర్పి, ఫీల్డ్ అసిస్టెంట్లు,వర్కింగ్ మెట్లు, కూలీలు పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం..

- సమాజ వికాసానికి తోడ్పడదాం
- నూతన ఎస్ఐ. ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ ఐజేయూ మండల కార్యవర్గం



**కొత్తగూడ ఆగస్టు 6(జనంసాక్షి):** ప్రజల సమస్యలను వెలికితీసి వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు,సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే అధికారులు కలిసి పనిచేద్దాం అని మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అని కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్,ఎంపిడిఓ రోజా రాణి అన్నారు.నూతనంగా కొత్తగూడ ఎస్ఐగా బాధ్య తలు స్వీకరించిన రాజ్ కుమార్ అదేవిదంగాఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన రోజా రాణిలను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్య క్షులు షైక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఈఅధికారులను శాలువతో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా నాయకులు శెట్టి పరుశు రాం,ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్,చాపల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు కుమార్,శ్రీహరి,భిక్షపతి, పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గంగారం మండల రైతులు



**గంగారం ఆగస్టు 6 (జనంసాక్షి):** ములుగు నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్ల ఆదేశాల మేరకు మర్రిగూడెం గ్రామపం చాయతీ కేంద్రంలో యూరియా సొసైటీ సెంటర్ యందు రైతులు తమకు యూరియా కష్టాలు లేకుండా అందుబాటులో సొసైటీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తూ రైతులకు సకాలంలో యూరియా అందించినందుకు గాను మంత్రి సీతక్క గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య,పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి

- తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులు
- సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య




**మహబూబాబాద్ ప్రతినిధి, 06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని నలంద డిగ్రీ కళాశాలలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ పితామహులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది సందర్భంగా ముఖ్య అతిథి ప్రభుత్వ ఉపాధ్యాయులు అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తన గలం ద్వారా నైజాం రాజుల దూరంగతాలను అడ్డుకట్ట వేసి ప్రజా చైతన్యం చేశారు అదేవిధంగా సామాజిక చైతన్యం కోసం ప్రజలను ఎప్పటికప్పుడు తన పాటల ద్వారా రచనల ద్వారా నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేశారన్నారు గద్దర్ సేవలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు సినీ ఇండస్ట్రీలో ప్రముఖ నటులకు గద్దర్ అవార్డులు బహుకరించటం జరిగిందని గద్దర్ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి తెలంగాణ సాధన కోసం ప్రజలందరును చైతన్యం చేసిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని వారు కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించడం జరిగింది, ఆచార్య జయశంకర్ ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోయింది ఏ విధంగా మోసపో తుంది అనేటటువంటి విషయాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత కేంద్ర ప్రభుత్వానికి మరియు రాజకీయ పార్టీలకు తెలియజేసి ప్రజలను జాగృతం చేసిన మహనీయుడు నీళ్ల నిధులు నియామకాలు విషయాల లో తెలంగాణ పూర్తి స్థాయిలో నష్టం వస్తుంది అందుకోసం సకల జనులు తెలంగా ణ సాధించేదాకా పోరాటం చేయాలన్నారు వీరిద్దరూ ప్రజా చైతన్యం చేయటంలో లక్ష్యసాధన చేయటంలో దిశా దశ నిర్ణయించిన వ్యక్తులు కావున నేటి సమాజం వీరిని ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ కేబుల్ శంకర్ మెడికల్ ఇంచార్జ్ కృష్ణారావు అధ్యాపకులు ప్రసాద్ రేణుక ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత

- డిప్యూటీ డెమో వరంగల్ అనిల్ కుమార్



**నర్సంపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత శక్తి పెరుగుతుందని డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తెలిపారు. నర్సంపేట మండలం లోని ఇటుకాలపల్లి పల్లె దావఖానలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమ ం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ... ప్రసవం అయిన గంటలోపు ముర్రుపాలు బిడ్డకు పట్టించాలన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లిపా లు పిల్లల ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన బాలింతలు బరువు తగ్గుతారు. గర్భాశయం సాధారణ స్థితికి వచ్చి క్యాన్సర్లు రాకుండా ఉంటాయన్నారు. కాబట్టి ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందేలా చూడాలన్నారు. ప్రతి ఏడాది తల్లిపాల ప్రాముఖ్యతపై ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడు వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ వసంత కుమారి, ఏ.ఎన్.ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు ఎన్. రమాదేవి, సుమత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

- స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి



**చిట్యాల ఆగస్టు 6 (జనంసాక్షి):** కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు .విద్యార్థులతో ముచ్చటించి పలు సలహాలు సూచనలు చేశారు. ప్రభుత్వ కళాశాలలో విద్యను బలోపేతం చేయడం కోసం తీసుకోవలసిన సూచనలను కళా శాల లెక్చరర్లకు వివరించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాలని పలు సలహాలు సూచనలు చేశారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

- డీఈవో రాజేందర్



**చిట్యాల ఆగస్టు 6(జనంసాక్షి):** మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని మోడల్ స్కూల్ కళాశాల, బాలికల వసతి గృహాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల లోని విద్యార్థుల ప్రగతి బేస్ లైన్ టెస్ట్ పరీక్ష పత్రాలు, ఉపాధ్యాయుల రికార్డులు, స్టోర్ రూమ్ లోనే సరుకులు ,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థుల కోసం అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించి ఉత్తమ బోధన అందించాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఏ ఎం ఓ లక్ష్మణ్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, జిసిడిఓ శైలజ, గోరి కొత్తపల్లి ఎంఈఓ రాజు, టెక్నికల్ పర్సన్ మహేందర్, ప్రిన్సిపాల్ రమేష్, ఎమ్మార్సీ సిబ్బంది హరీష్, నరేష్, రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు పెంచాలి

- డిఎంహెచ్వో ఏ.డాక్టర్ అప్పయ్య



**భీమదేవరపల్లి:ఆగస్టు06(జనంసాక్షి) :**ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు మండల పరిధిలో గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు చేసినట్లుయితే వారికి నగదు పాడుతోష్కం ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని బుధవారం ఆరోగ్య ఉప కేంద్రలను వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య అకస్మకంగా తనిఖీ చేశారు.వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు ఆశ కార్యకర్తలు సిస్టర్లు వివరిస్తున్న పని తీరును అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు ప్రజలకు ఎలాంటి విధంగా అందుతున్నాయో పరిశీలించి.గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు ప్రోత్సహించేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్,డాక్టర్ రుబీనా,డాక్టర్ రాజశేఖర్,డెమో అశోక్ రెడ్డి,ఫార్మసీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నర్సింగ్ అరుణ, పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో ఓటర్ తమ వివరాలను సరిచూసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి ):** ఇంటింటి సర్వేలో భాగంగా ఓటర్లు తమ వివారాలను సరిచూసుకొని ఇంటికి వచ్చిన అధికారులకు సరైనా సమాచారంఇవ్వాలని ఆర్డిఓ డిఎస్ వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందు పరిధిలోని గుర్తింపుపొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతొ ఆర్డిఓ సమావేశం అయ్యారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికలసంఘం ప్రధానాధికా రి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటరు జాబితా తాజ పరుచట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్వే సిబ్బంది ఇంటింటికివచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ వారివివరములను సరి చూసుకొని ఏమై న సవరణలు, మార్పులు, క్రొత్తగా చేర్పులు ఉంటే పూర్తి ఆధారములతో సర్వేసిబ్బందికి సహకరించాలని వారు కోరారు. అలాగే అట్టి సర్వేకు సంబంధించిన తేదీలను అధికారిక ప్రకటణల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలియచేస్తామని వివరించారు. ఒకే బూత్ లో 1200 మందిపైగా ఓటర్లుఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి మరొ క్రొత్త పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల తరపున ఒక బూత్ లెవెల్ ఏజెంట్ (బిల్ఏ) ఉండే లా చూసు కొని ఎన్నికల సంబంధిత కార్యక్రమాలకు సిబ్బందితో సహకరించాలని వారిని ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక తహ సిల్దార్ వెంకటేశ్వర్లు, సహాయకులు శ్రీప్రియ, కంప్యూట ర్ ఆపరేటర్ మహిపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులు, నాయకులు తెల్లాకుల రామకృష్ణ, మారేపల్లి ప్రసాద్, కొలనుపాక శరత్ కుమార్, తోట రమేష్, కుర్ర వెంకటేష్ నాయక్, పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఫోటోకు పూలమాల వేసిన ఆర్డీవో డిఎస్ వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆర్డిఓ డిఎస్ వెంకన్న బుధవారం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతొ కలిసి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డియస్ వెంకన్నతో పాటు స్థానిక తహసిల్దార్ వెంకటే శ్వర్లు,తహశీల్దార్లు నాగేశ్వర్ రావు, విజయ్ కుమార్, రాజేష్ రెడ్డి, చంద్ర మోహన్, నాయబ్ తహశీల్దార్లు, వేణు కుమార్,సదానందం,సంధ్యా రాణి, పద్మజ, కార్యాలయ సిబ్బంది,డిప్యూటి స్టాటిస్టికల్ అధికారి శ్రీనివాస రెడ్డి, డిటిసునంద,సీనియర్ సహాయ కులు డి ఉపేందర్, శ్రీనివాస్, శ్రీప్రియ, సుష్మ, జూనియర్ సహాయకులు వంశి క్రిష్ణ,వినోద,శ్రీను,వినయ్,స్రుజన్ కుమార్,బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్, టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి వెకటేశ్వర్లు , నజీర్, నర్సింగం,సువార్త ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తాహసిల్దార్ వెంకటేశ్వర్లు బుధవారం జయశంకర్ సార్ ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ చుండూరు గూడూరు

- **బండారి లక్ష్మయ్య**
- **గూడూరులో సుశృత, దేవర్షుల సమాధి వద్ద నివాళ్ళు**



**పాలకుర్తి, ఆగస్టు 06(జనంసాక్షి):** గూడూరు గ్రామాన్ని తెలంగాణ చుండూరు అని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి జాతీయ కన్వీనర్ బండారి లక్ష్మయ్య అభివర్ణించారు. బుధవారం మండలంలోని దళిత అమరవీరుల దినోత్సవంలో మండలంలోని గూడూరులో సుశ్రుత, దేవర్ష్ ల సమాధి వద్ద నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మ ఖ్యఅతి ధిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చుండూరు అమరుల స్మృతి కేంద్రంగా గూడూరును గుర్తించినట్లు తెలిపారు. కుల దురంహంకార హత్యలలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరులందరికి గూడూరులోని సుశృత. దేవార్శిల స్మృతి స్థలం కేంద్రంగా వర్ధిల్లాలని అన్నారు. పరువు పేరు తో చంపడ ం అమానూషమని అన్నారు. సుశృత తల్లి కందిక కోమల మాట్లాడు తూ సుశు ృతను ప్రేమించి వివాహం చేసుకున్న గూడూరు గ్రామానికి చెందిన మాచెర్ల రమేష్ దళిత కులానికి చెందినదని పుట్టిన బిడ్డ దేవర్షి సుశృతను హత్య చేసిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. కుల దురంహాకార హత్యేన ని భావించి రమేష్ ఇంటి ఎదుటనే సమాధులు నిర్మించి స్మృతి వనంగా అభివృ ద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు జే. చక్రవర్తి, బహుజన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడిరాజుల సాంబయ్య, చెరిపల్లి ఆశోక్, రామచంద్రయ్య, వెంకటయ్య, మధు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- **పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**పాలకుర్తి, ఆగస్టు 06(జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోరి అహ్వానిం చారు. ఈ సందర్భంగా మంచుప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొమ్మగాని కొంరయ్య, వల్మిడి తాజా మాజీ ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూడవత్ భాష, సంతోష్, కాం గ్రెస్ మహిళా నాయకురాలు దేవి, భూక్యా లక్కు, మహేందర్, కోతులబాదు నుంచి పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు అంజిరెడ్డితో మొత్తం 100 మంది కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో దయాకర్రావు సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను మోసం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు, కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసునూరి నవీన్ కుమార్, నల్ల నాగిరెడ్డి, పూస్కూరి శ్రీనివాసరావు, మాచర్ల ఎల్లయ్య, బొబ్బల అశోక్ రెడ్డి, ముస్కు రాంబాబు, జరుపుల బాలు నాయక్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దండెమ్మ తల్లి బోనాలు

- **బోనమెత్తుకున్న ఎర్రబెల్లి**
- **మొక్కులు చెల్లించిన ఝాన్సీరెడ్డి**



**పాలకుర్తి, ఆగస్టు 06(జనంసాక్షి):** మండలంలోని ధర్దేపల్లి గ్రామంలో దండెమ్మతల్లి బోనాల పండుగను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలు, డప్పు వాయిద్యాల మద్య శివశక్తుల పూనకాలతో బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు. మహిళ భక్తులు పెద్ద ఎత్తున బోనాలు, నైవేద్యా లు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు బుధవారం వేర్వేరుగా హాజరై దండమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. మాజీ మంత్రి దయాకర్ రావు బోనమెత్తుకోగా, ఝాన్సీరెడ్డి కార్యకర్తలతో కలిసి వచ్చి గుడిలో దండెమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకు న్నారు, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా బోనాల పండుక నిలుస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ హాయాంలో ఆలయాన్ని అభివృద్ధి పరిచినట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలి పారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో జీమిచాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, నాయకులు పాల్గొన్నారు.

## పన్నెండు వేల పరిహారం అందజేత



**లక్షెట్టిపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** తలమాల అటవీ శివారు ప్రాంతంలో సోమవారం చిరుతపులి దాడిలో లేగదూడ మృతిచెందగా యజమాని పూసం లచ్చుకు బుధవారం అటవీ క్షేత్రాధికారి లక్షెట్టిపేట్ కార్యాలయం లో రూ. 12వేల పరిహారం అందించారు. ఫారెస్ట్ రేంజర్ కే.అనిత మాట్లాడుతూ వన్యప్రాణుల దాడుల్లో మృతి చెందిన పశువులకు అటవీశాఖ ఆధ్వర్యంలో వెంటనే స్పందించి పరిహారం అందిస్తున్నామని, వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. లేగదూడ యజమాని మాట్లాడుతూ తక్షణమే 24 గంటల్లో స్పందించి పరిహారం అందిం చిన ఫారెస్ట్ డివిజనల్ అధికారి కే.సర్వేశ్వర్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగి ంది సెక్షన్ ఆఫీసర్ అల్తాఫ్ హుస్సేన్, ఎఫ్ బీవోలు చంద్రశేఖర్, రాజశేఖర్, వెల్తాపు సుధాకర్ మాజీ సింగల్ విండో చైర్మన్ పాల్గొన్నారు.

## చిన్నారుల అసభ్యకరమైన వీడియోలు షేర్ చేసిన వ్యక్తి అరెస్టు




**నస్పూర్ (జనంసాక్షి):** చిన్నారుల అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల అశోక్. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల పెల్లి ఆర్ఆర్ కాలనీకి చెందిన కర్రు సందీప్ అనే వ్యక్తి సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ లో చిన్నారుల అసభ్యకరమైన వీడియోలను షేర్ చేశారని తెలిపారు. నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ ,ఎక్స్ప్లోయిట్టెడ్ చిల్డ్రన్ (ఎన్.సి.ఎం.ఈ)సైబర్ సెక్యూరిటీ, తెలంగాణ అతడిని గుర్తించి తగు చర్యలు తీసుకోమని ఆదేశించగా,నస్పూర్ పోలీసులు సైబర్ చట్టం కింద కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేసి ఆదారాలతో సహా నిందితుడు ని పట్టుకున్నారు. అంతర్జాలంలో చిన్నారుల అసభ్యకరమైన వీడియోల గురించి వెతికినా, సోషల్ మీడియా( వాట్సప్ ,ఇన్స్టాగ్రా టెలిగ్రాం ఇతర సామాజిక మాధ్యమాలు)లో షేర్ చేసినా వారిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించాడు. ఈ ప్రెస్ మీట్ లో నస్పూర్ సబ్ –ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ యు. ఉపేందర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు రసాయన పురుగు మందులు వాడకూడదు



**నెరడిగొండ ఆగస్టు6(జనంసాక్షి):** రైతులు రసాయన పురుగు మందులు వాడకూడదని పియూ మేనేజర్ వంశీ మహేశ్ లు అన్నారు. బుధవారం రోజున మండలంలోని యాపల్ గూడ గ్రామంలో ఐఎన్టి ఎల్32 పియూ,ఎన్ అర్ఎం ఆధ్వర్యంలో పంట దిగుబడి క్రాప్ ప్రొటెక్షన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 4ఆర్ విధానంపై,మిత్ర పురుగుల ఉపయోగం గురించి అవి చీడపీడల కీటకాలను తినడం గురించి వివరించారు. అలాగే కాండపు పూత సిఫారసు చేశారు,బయోచార్ ఉపయోగించాలనీ తెలిపారు. మొదటి 45 రోజుల వరకూ రసాయన పురుగు మందులు వాడకూడదని సూచిస్తూ,చేశారు.

# స్థానిక ఎన్నికలలో యువత ముందుండాలి

- సర్పంచ్ పదవులపై యువత గురి
- మన ఊరు,గ్రామాలు అభివృద్ధి జరగాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి
- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన యువకులు సిద్ధంగా ఉండాలి
- బీజేపీ జిల్లా యువ నాయకుడు బానోత్ భాస్కర్ నాయక్



**గూడూరు,ఆగస్టు05(జనంసాక్షి):** మన ఊరు, గ్రామాల అభివృద్ధి జరగాలంటే వచ్చే స్థానిక ఎన్నికలకు యువత అంతా సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా యువ నాయకుడు బానోత్ భాస్కర్ నాయక్ అన్నారు.మంగళవారం గూడూరు మండలం తేజవత్ రాంసింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాస్కర్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా యువ నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు .ఎన్నికల నోటిఫికేషన్ కోసం యువ నాయకులు ఎందరో ఆత్రుతంగా ఎదురు చూస్తున్నారని అన్నారు.యువత రాజకీయాల్లోకి వస్తే మన ఊరు కోసం,గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుం టుందని,ఎన్నికలు వస్తే యువతకు ఇదొక మంచి అవకాశమన్నారు.గతంలో సర్పంచ్ పదవిలో కొనసాగిన ఎక్కువ మంది సర్పంచ్ లు 40 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే ఉన్నారన్నారు. ప్రస్తుతం తేజవత్ రాంసింగ్ గ్రామంలో సర్పంచ్ పదవి చేయాలనే తపనతో యువ నాయకత్వం ఎందరో ఆసక్తి కనబరిస్తున్నారని అన్నారు. గూడూరు మండలంలోని 41 గ్రామా పంచాయతీలలో సర్పంచ్‌గా యువ నాయకులు పోటీచేయాలని ఎదురుచూస్తున్నారని అన్నారు.సర్పంచ్ లుగా ఎన్నికైతే గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు,పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ ప్యాసింజర్,స్కూల్ విద్యార్థుల సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం జైపూర్ ఏసిపి వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ విద్యా సంస్థల వాహన డ్రైవర్లు వారి యాజమాన్యాలతో కలిసి విద్యార్థులను వారి స్కూల్,కాలేజ్ లకు తీసుకు వెళ్ళేటప్పుడు ప్రతి బస్‌కి ఒక హెల్పర్ లేదా క్లీనర్ ఉండాలని పిల్లలని తీసుకుని వెళ్తున్న సమయంలో ఓవర్ స్పీడ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని,సమయం ఆలస్యం అవుతుందని తొందరపాటు చర్యలు,వెహికల్ కండిషన్ కూడా చెక్ చేసుకోకపోవడం ఎటువంటి తప్పులు చేయకూడదు అని,ట్రాఫిక్ రూల్స్‌పై,రోడ్ సేఫ్టీలపై అవగాహనా ఉండాలని,హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ,వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐలు సంతోష్,లక్ష్మీప్రసన్న, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యా సంస్థల వాహన డ్రైవర్లు, యాజమాన్యం ,ఆటో, టాట ఏస్ ,బస్, లారీ డ్రైవర్‌లు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామశివారు అక్కంపేటలో ఆగష్టు 6,1934 లో జన్మించారని,తెలంగాణా సిద్ధాంతకర్త,తెలంగాణా పితామహుడుగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ప్రసిద్ధి అని, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసారని,బెనారస్,అలీగఢ్ విశ్వవిద్యాలయాల నుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేయడం జరిగిందన్నారు.1969 తెలంగాణ ఉద్యమంలోనూ,అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో,సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని, జయశంకర్ జ్ఞాపకార్థం జయశంకర్ జిల్లా (భుపాలపల్లి) ను ఏర్పాటు చేయడం జరిగిందని,అబ్ తో ఏక్ హీ ఖ్వాయిస్ హై,వొ తెలంగాణ దేఖానా ఔర్ మర్ జానా (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి,తర్వాత మరణించాలి)అని జయశంకర్ అనే వారని,రెండేళ్లపాటు గొంతు క్యాన్సర్ తో బాధపడి 2011 జూన్ 21 మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా,అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి,ఇంచార్జ్ డిజీఎం పర్సనల్ రాజేశ్వర్,డీజీఎం లు రాజన్న,ఆనంద్ కుమార్ ,మల్లయ్య,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఫైనాన్స్ మేనేజర్ నరేష్,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస,సీనియర్ పిఓ కాంతారావు,జనరల్ మేనేజర్ కార్యాలయం పిట్ సెక్రెటరీ సందీప్,కార్యాలయ అధికారులు,ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

**కాసిపేట ఆగస్ట్ 6(జనంసాక్షి):** కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు మండల పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య. డైరెక్టర్లు మైదం రమేష్, మెరుగు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

**శాయంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ స్వరాష్ట్ర సాధన స్వాప్నికుడు జయ శంకర్ అని కొనియాడారు. ఈ వేడుకలలో నాయకులు చిందం రవి, మారపల్లి వరదరాజు, మారపల్లి రాజేందర్, బాసని మార్కండేయ, శాంత, కట్టయ్య, శంకర్, రమేష్, వీరన్న పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్‌లో సబ్ జూనియర్ ఆత్యా పాత్యా జిల్లా జట్టు ఎంపిక పోటీలు



**రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి అత్యా పాత్యా పోటీల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా అథ్యపాత్యా అసోసియేషన్ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య అన్నారు.రామకృష్ణాపూర్ ఠాకూర్ స్టేడియంలో నిర్వహించిన మంచిర్యాల జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల అథ్యపాత్యా జట్టు ఎంపిక పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రేపటి ఒలింపిక్ పథకాల విజేతలు మీలోనే ఉన్నారని, గ్రామస్థాయిలోని క్రీడా రత్నాలను వెలికితీ సేందుకు ప్రభుత్వం కొత్త క్రీడా పాలసీలతోపాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని యువ క్రీడాకారులకు సూచించారు.ఈ ఎంపిక పోటీల్లో జైపూర్, మందమర్రి, లక్షెట్‌పేట, చెన్నూర్, బెల్లంపల్లి, జన్నారం మండలాల నుంచి సుమారు 150 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వీరిలో ఎంపికైన వారు ఆగస్టు 10న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా తరపున పోటీపడతారని ఆయన తెలిపారు. ఎంపికైన జట్టు వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు కనపర్తి రమేష్, సంతోష్ దేవేందర్, కోశాధికారి దంతుల వర్ష, గురుకుల పీడీ మల్లిక, సోనీ, వైశాలి, రాజలింగు, రఘు, రాము పాల్గొన్నారు.


## గంజాయి సరఫరా చేస్తున్న పలువురి అరెస్టు

- ఎండు గంజాయి స్వాధీనం



**పాలకుర్తి, ఆగస్టు 06(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత యువతను టార్గెట్ చేసుకొని గంజాయి గుట్టుగా సరఫరా చేస్తున్న ముఠాను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన బుధవారం మండల పరిధిలో జరిగింది. సీఐ జానకిరాంరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. స్టేషన్ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శబరీనాథ్, సముద్రాల గ్రామానికి చెందిన గుండె నవీన్, పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గుగ్గిల్ల ప్రవీన్, గుండ్ల సంపత్, లక్షీనారాయణపురం గ్రామానికి చెందిన బండారి అఖిల్, ముఠాగా ఏర్పడి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి గ్రామాల్లో సరఫరా చేస్తున్నారు. గత కోద్ది రోజులుగా పాలకుర్తి శివారులోని కూషిగుట్ట సమీపంలో పలువురు విద్యార్థులు, యువకులకు గంజాయిని సరఫరా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 1. 300 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు మోటార్ సైకిల్ను. ఆరు మోబైల్లను సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై పవనకుమార్ను, సిబ్బందిని సీఐ జానకీరాంరెడ్డి అభినందించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు అలవాటుపడి క్షణకాలం అనందం కోసం నిండు జీవితాన్ని కోల్పోవద్దని సీఐ సూచించారు.

## ప్రభుత్వ నిషేధిత టోబాకో పాకెట్ల పట్టివేత



**శాయంపేట, ఆగస్టు 6 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో దూలం జయపాల్ కిరాణం షాపులో శాయంపేట ఎస్సై పరమేశ్వర్ తనిఖీ చేయగా ప్రభుత్వం నిషేధిత టొబాకో ప్యాకెట్లు లభ్యమైనట్లు తెలిపారు .వాటి విలువ 6513/-రూ ఉంటుందని అట్టి టోబాకో పాకెట్లను షాప్ యజమాని అయిన దూలం జయపాల్‌ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పలిమెల మండలంలో జిల్లాకలెక్టర్ పర్యటన



**మహదేవపూర్, ఆగస్టు 6 (జనంసాక్షి) :** పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముందు పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు. అనంతరం పలిమెల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు, ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్‌ను కలిసిన ఎంపీ కడియం కావ్య

కోసం 100 కోట్లు, చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామిఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండ పైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు, భూపాల పల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేకశిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కావ్య కేంద్ర మంత్రిని కోరారు.మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులుచేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృ తిక పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దపడుతుందని తెలియ జేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తు ల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకంలో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం(తెలంగా ణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండ పైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు మంజూరు కి హామీ ఇచ్చిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగుళ్ళు భవాని మాతకు గాజుల వితరణ



**గణపురం, ఆగస్టు 6 ( జనం సాక్షి ):** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లు భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ దంపతులు రూ.5 వేలతో గాజులను అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా నూతన గృహప్రవేశాన్ని పురస్కరించుకొని సతీష్, మానస దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను అందజేసిన సతీష్ మానస దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నివాళులు

**నర్సంపేట ఆగస్టు 6 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు బూర ఆగయ్య గౌడ్ పెద్ద కుమారుడు బుధవారం ఉదయం భూపతిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బూర అశోక్ మృతదేహంపై టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జల్లిలో తల్లిపాల వారోత్సవాలు

**చెన్నారావుపేట, ఆగస్టు 6 (జనం సాక్షి):** మండలంలోని జల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. చిన్నారులకు తల్లిపాలు చాలా అవసరమని తల్లిపాలలో వివిధ రకాల పోషక విలువలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమ, కృష్ణవేణి, రజిత, ఆయాలు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నకు నివాళులు



**కాటారం ఆగస్టు 6 (జనం సాక్షి) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా కాటారం మండల కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ అన్నకు నివాళు లర్పించడం జరిగింది. .తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల సమస్యల పైన అనేక పాటలు రాసి ప్రజల్ని చైతన్యపరిచిన గద్దర్ అన్న ఆశలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాల పాటలను ప్రజల వద్దకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేర్చడంలో ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం సిగ్గం శిరీష కమ్మల ప్రవీణ్ కుమార్ జాడి సుమలత, పులి రాధిక , గడ్డం నాగమణి, కాస్త స్వాతి ,ఓనపాకల కుమార్ ఆత్మకూరు మహేందర్ చిలుముల మధుబాబు ప్రజలు పాల్గొన్నారు.

# జయశంకర్ జయంతి వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్టు 6 (జనం సాక్షి): ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నల్ల శ్రీవాణి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్ టైపిస్టు రజిత, పంచాయతీ కార్యదర్శి నిట్టు, ఆఫీస్ సబార్డినేట్ నీల, తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు, ఆగస్టు 6 ( జనం సాక్షి) :** తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జీవితం దేశానికే ఆదర్శమని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఎంసీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, పి,ఎ, సి,ఎస్ చైర్మన్ కాకిరా ల హరిప్రసాద్ లు అన్నారు. బుధవారం వారి 91 జయంతి సందర్భంగా అన్నారం రోడ్ లో గల ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, హనుమాన్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, తలారి అశోక్, సంపత్, యాకయ్య, రామలింగం, పెద్ది ప్రవీణ్, రాంబాబు, ముత్యం అన్వేష్, కొండం ఉపేందర్ రెడ్డి, సట్ల చంటి, అన్వేష్, సాబీర్, వంశీ, వెంకట్, యాకూబ్ రెడ్డి, సాయి, పాల్గొన్నారు.

# భూపతి పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారు లారీ ఢీకొని వ్యక్తి మృతి..**



**మహబూబాబాద్ ప్రతినిధి/ గూడూరు, ఆగస్టు 06 జనం సాక్షి:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని భూపతి పేట సమీపంలో నర్సంపేట గ్రామానికి చెందిన బూర అశోక్ కుమార్ (54) బుధవారం ఉదయం కారులో గూడూరు నుండి నర్సంపేటకు వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీని అతివేగంగా గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది మృతుడి భార్య బూర స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖమ్మం జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఏపూరి తిరుపతి రావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు.

# బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు



**పర్వతగిరి ఆగస్టు 6 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలం నారాయణపురం, రోలకల్ గ్రామాలలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మండల ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుని ప్రత్యేక పూజలు జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్, రోల్లకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాంగ్య నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, నాయకులు అశోక్ భాస్కర్,గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడు రవి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల ఆగస్టు 06 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఢిల్లీలో బీసీలకు 42% బీసీ కోటా కోసం కాంగ్రెస్ పోరుబాట దేశ రాజధాని ఢిల్లీ నడి ఒడ్డున జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సామూహిక నిరసనలో కార్యక్రమంలో పాల్గొన్న టేకుమట్ల బీసీ నాయకులు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య.మండల నాయకులు కోరే చందు.బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.